


# మృత్యువు ఆత్మహత్య

కె. గణపతిరావు, వాసు

"తారా! నన్ను పెళ్ళి చేసుకుంటావటే?" తారా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగాను.

"మళ్ళీ ఇలా అన్నావంటే ఇంకెప్పుడూ నీతో మాట్లాడను" అంది చిరుకోపంతో నా ముక్కు పట్టుకుని.

'అది కాదు. సీరియస్‌గా అడుగుతున్నాను."

"అలా అడగొద్దని నేను సీరియస్‌గానే చెబుతున్నాను."

"ఏం ఎందుకుని?" ఉత్సుకతగా అడిగాను.

"అసలు నేను పెళ్ళి చేసుకోగూడదనుకుంటున్నాను."

"నువ్వనుకుంటే సరి పోతుందా?"

"అమ్మా నాన్నా నా మాట ఎప్పుడు కాదన్నారమ్మా! అయినా నాకు పెళ్ళయి వెళ్ళి పోతే వాళ్ళనెవరు చూసుకుంటారని" కాస్త గంభీరంగానే అంది. తార చూపులు శూన్యంలో సుళ్ళు తిరుగుతున్నా చూడ్డానికి మాత్రం నిశ్చలంగాను, దృఢంగాను ఉన్నాయి...

"ఆడదాని జీవితానికి పరిపూర్ణత సిద్ధించేది పెళ్ళితోనే."

"ఈ డైలాగ్ ఏదైనా కథలో వాడుకో మామయ్యా" అల్లరిగా నవ్వింది.

ఆ నవ్వు నాకిష్టం. . .తారన్నా చాలా ఇష్టం. నవ్వుతున్న తారంటే నాకు మరీ ఇష్టం. .ఇంటర్ చదువుతున్న తారకి నిండా పదిహేడు ఏళ్ళయినా లేవు—బట్ షి ఈజ జీనియస్...రష్యన్, ఫ్రెంచి, అమెరికన్ ఇంకా ఏవేవో భాషల ప్రముఖ రచయితల పేర్లు చెప్పి. . .

"కథల మావయ్యా! వాళ్ళ మాస్టర్ పీసెస్ గురించి చెప్పవా" అనడిగేది.

"ఎప్పటికైనా నీ మాస్టర్ పీస్‌లో నాకు భాగమివ్వవూ" అని చాలాసార్లు అడిగింది.

"నీ మీదో కథ రాస్తాను అండ్ ఇట్ విల్ బి మై మాస్టర్ పీస్" అనే జవాబు నాదగ్గరెప్పుడూ రెడీగా ఉండేది.

"ఏమిటి మామయ్యా! అలా ఆలోచిస్తున్నావ్? నే చేసుకోనన్నంత మాత్రాన నీకు పెళ్ళి కాకుండా పోతుందా! ఎవరో ఒకరు చేసుకుంటారులే! లేకపోతే నువ్వే ఎవరో ఒకర్ని చేసుకో, వోకే!"

"నువ్వు మాత్రం చేసుకోనంటావ్! అంతేనా."

"మొన్ననే ఒక సైన్స్ మాగజైన్‌లో ఒక ఆర్టికల్ చదివాను మావయ్యా! జెనిటిక్స్ ప్రకారంగా అక్కయ్య కూతురుని చేసుకుంటే పుట్టే బిడ్డలు అంగవైకల్యంతోనో, మంద బుద్ధితోనో, అర్ధాయుష్షుతోనో పుడతారు."

"మరి మా అక్క—అదే మీ అమ్మ కూడా మీ నాన్నకి అక్క కూతురేగా?"

"అందుకేగా నేను అర్ధాయుష్షుతో పుట్టింది'

"తారా! ! !"

"క్యా హువా సాబ్" డ్రైవర్ ఆటోని ఆపి నావైపు ఆశ్చర్యంగా చూచాడు. ఆలోచనల మధ్య మెదడు మొద్దుబారిపోతూంటే "కుచ్ నహీ! జరా జల్దీ లేజావ్" అన్నాను కాస్త తేరుకుని.

రోజూ చూసే బేగంపేట విమానాశ్రయం 'రన్‌వే' నిర్మానుష్యంగా మృత్యువు చాచిన నాలుకలా ఉంది. అందంగా కనిపించే టాంక్‌బండ్ నరకానికి ముందు నడవలా, విశాలంగా పరచుకుని ఉన్న హుస్సేన్‌సాగర్ అనంత విశ్వంలో కలిసిపోయిన ఆర్తుల కన్నీటి కొలనులా ఉంది. అస్తమయ భానుడు అర్ధాంతరంగా దూరమైన ప్రియురాలిని తలచుకుని కుమిలిపోయే అభాగ్యుడిలా ఉన్నాడు. . .

"మావయ్యా! నీ కో సర్‌ప్రైజింగ్ న్యూస్... నే నో నవలా రాస్తున్నా"

"ఆల్ ది బెస్ట్"

"కానీ మావయ్యా! నా దో డవుట్—ధైర్యంగా మృత్యువును ఎదుర్కొని దానితో హోరాహోరీ పోరాడి గెలుపో, ఓటమో ఏదో ఒకటి చవి చూసి మొత్తానికి మానవ ప్రయత్నం చేశామని తృప్తి పడడం గొప్పంటావా! లేక దాన్ని ఫేస్ చేయలేక భీరువులా పక్కకు జరిగి పోయి, దాని గెలుపుకి కావలసిన ఎట్మాస్ఫియర్ క్రియేట్ చేసి కర్మ సిద్ధాంతాన్ని కాళ్ళకు చుట్టుకుని కూర్చోవడం గొప్పంటావా? అలా చూడకు—ఇది నా నవల ప్లాటు."

"సారీ అంత హెవీ సబ్జక్టును ఎన్నుకోకు.


"ఏమ్మా నువు రాసేద్దామనా? ఇలా సైలెంట్‌గా ఉన్నావేం?"

"డాక్టర్! ఏమన్నాడు"

"త్వరగా పయనమై పోతుందన్నాడు."

'సాబ్' అన్నాడు ఆటో డ్రైవరు. ఆలోచనల నుండి తేరుకుని చుట్టూ చూశాను. నాంపల్లి స్టేషను వచ్చేసింది. డబ్బు లిచ్చి లోపలి కెళ్ళి టికెట్టు కొన్నాను యాంత్రికంగా. ప్లాట్ ఫామ్ పై నిలబడి ఉన్న గోదావరి ఎక్స్‌ప్రెస్ వైపు నడిచాను.

ఖాళీగా ఉన్న ఒక కంపార్టుమెంటు నెక్కి ఒంటరిగా పెటి అయ్యాను. ఎందరో అదృష్టవంతుల్ని దురదృష్టవంతుల్ని, ఆర్తుల్ని అభాగ్యుల్ని, ఆశాజీవుల్ని, నిరాశావాదుల్ని ఎక్కువ చేర్చుకున్న రైలు




కాలంలా ప్రాణదకు దొర్లిపోతుంటే నిర్లిప్తంగా చీకట్లోకి చూస్తూ కూర్చున్నాను.

"ఏదేమిట్రా హటాత్తుగా వచ్చావ్" అంది లక్ష్మయ్య ఆతృతగా. . . అంతగా బంగారు పడవక్కర్లేదని ఉత్తరంలో రాశాంగా. . . స్నానం చేసి రా" చేసొని ఎయిర్ బాగ్ను అందుకుంది.

"తారేది?"

"దానికి ఇంట్లో కాలు నిలుస్తుందా. వాళ్ళ ఫ్రెండింటికి వెళ్ళింది".

"అంటే ఒంట్లో". . .

"ఇప్పుడేం లేదులే. ఇది మా కొచ్చినట్టే సాల్గీ గండె నెప్పొచ్చింది" అంటూ వంటింట్లోకి వెళ్ళింది.

లక్ష్మయ్య మొహంలో ఏదో చెప్పాలన్న ఆదుర్దా, చెప్పలేని అసహాయత స్పష్టంగా కనిపించాయి. ఆఖరికి నేనే "అసలేమిటని" నిలదీశాను చెయ్యి కడుక్కుంటూ.

"ఇప్పుడు దాని ప్రాణం ఖరీదు పది వేలు. అదీ ఈ ఏడాదిలోగా అయితేనే" అంతకంటే ఎక్కువ మాట్లాడలేకపోతున్న లక్ష్మయ్య కళ్ళు ఒత్తుకుంటూ లోపలికి వెళ్ళింది.

వసండాలో పడకకుర్చీలో కూర్చున్నాను ఒంటరిగా నిలిచిగా.

కాలం ఒక్కసారి రెండేళ్ళు వెనక్కి వెళితే ఎంత బాగుండును" అనుకున్నాను. అవును. . . సరిగ్గా రెండేళ్ళ క్రితం తారు మెట్ల మీద నుండి పడి పోయింది. . . అప్పుడు ఒక మెట్టు చివరి అంచు గుండెను బలంగా తాకింది. ఫస్ట్ ఎయిడ్ వల్ల బయటికి కనిపించే గాయం నాలుగు రోజుల్లో మానింది.

"హాయ్ వథల మామయ్యా. ఎప్పుడూ వస్తే?" అలవోకగా తల తిప్పి తారుకు తేరి పారి చూశాను. తారులో ఎలాంటి మార్పు లేదు. అదే చిలిపితనం. అదే నవ్వు. . .

"హౌ ఆర్ యూ తారా?"

"వెల్ ఎవర్" కాదా అమ్మా అన్నట్టుగా అప్పుడే అక్కడకు వచ్చిన లక్ష్మయ్య కేసి చూసింది.

"ఇవాళ సాయంకాలం సినిమా కెళ్ళాలిగా. అందుకని రెస్ట్ తీసుకో. ఈ లోపులో నేను రికార్డు పూర్తి చేస్తాను" అంటూ పుస్తకాల షెల్ఫ్ కేసి వెళ్ళింది.

సాయంత్రం సినిమా కని బయలు దేరా నిర్ధారించుకొని. . , తారు నాకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. ఏదో చాలా ఇంట్రెస్టింగ్‌గా చెప్పుకు

పోతున్న తార వాగ్ప్రవాహానికి 'సిగరెట్టు కాల్చలేక ఎట్లా ఈ గండం గట్టెక్కాలి? అని దిగులు పడిన దినాలు గుర్తు వచ్చాయి.

"సరే, నాగయ్య మహాలంగా టీవి పుట్టుకొందన్నావ్. ఒప్పుకుందాం! ఎవరికైనా శివగాడికి బంగారం పుటుగు కనబడుద్దా తోటల్లో?"

కోటమ్మ మాట్లాడలేదు ఆలోచనల బరువుతో.

"మన నాగులుకే కనబడ్డది గదే, ఈ రోజు మన పెడళ్లో బంగారు పురుగు!"

"నాగయ్యకే ... బంగారు పురుగే!? నిజంగా!?" గుండెల మీద చేతులు వేసుకొన్నది. అవధిలేని ఆశ్చర్యం... కన్నుల్లో నీళ్ళు.

"అవునే—ముందుల నాగయ్యకే అగుబడింది. మెమ్మదిగా వన్ను బిల్చి చూపిండు. ధగధగా మెరిసి పోతింది ... ఆడి కళ్ళు బంగారు కళ్ళు గదే—ఈ రోజే మన కళ్ళు, పొలదా ఆకులు రెట్టింపు ధర పలికినయ్యి తెల్సా? ఇప్పుడైనా ఆడు అదృష్టవంతుడని, ఆడి మహాలంగా మనం సుఖంగా ఉన్నామని మతిలో ఉంచుక ... అళ్ళింపు మాట విని ఆడిమీద పడసాక. తోట ఆట జొట్టంలో ఎంత గట్టిదే నీకేం దెలుసే యెర్రిమొగమా?" అని మొద్దనోట్ల పెట్టుకొన్నాడు.

కోటమ్మ తలలో ఎన్నో భావ ప్రకంపనాలు పాము ఎత్తిన పడగ దించినట్లుగా, ఉవ్వెత్తుగా లేచిన క్షణం, కసి మనసులో నమసిపోయాయి.

"ఇంకో మాట. అన్నీ మువ్వు సరిగా మాట్టం లేదని అందరూ అనుకొంటున్నారే—ముందు అట్టా మూసిన దాని. ఇప్పుడు ఎందుకు మారావో తెలవటం లా ... ఇకనైనా బుద్ధి మార్చుకో... ఇంతకీ నాగయ్య బువ్వ దిన్నాడా? ఆరెరే...ఈ రోజు తిన్ని ఉంటావ్—బువ్వ పెట్టి ఉంటవ్. నాకు దెల్సు—వల్లగాదంటే చెప్పు. రేపే నాగుల్ని పంపేస్తా—యాడైనా మా రాజులా బతుకుతాడు—నీ యబ్బలాటోళ్ని కూలీలుగా పెట్టుకొని."

"పూం... భలేవోళ్ళే. ఏదో తెలవక, చెప్పాడ మాట లిని అన్నాగాని, ఆ డొక్కడికి పోతాడు! అన్నెందుకు గాని? అణ్ణాదిరి రమణ ఉంటాడేంటి?" పైటతో కనులు తుడుచుకున్నది.

రాఘవయ్య గుండెలోని బరువు తగ్గింది.

కోటమ్మ లేచి నాగయ్య పండుకొన్న మంచం దగ్గరకు వెళ్ళి "ఒరే నాగులా. లేరా బాబు. బువ్వ తిందువుగాని ... లే..." అన్నది. ఆ గొంతు గాద్గదికంగా, ఆర్ద్రంగా ఉంది. మంచం పట్టె మీద కూర్చుని మమ్మితంగా నాగయ్య వీపు నిమిరింది. ఆ స్పర్శలో మమతను, వాత్సల్యాన్ని చవి చూశాడు నాగయ్య. ఆ దృశ్యం గుండెలో పండుగ చేసింది రాఘవయ్యకు.

ఆ సమయాన నాగయ్య మనసులో మధ్యాహ్నం లేత తమలపాకులపైన కనబడ్డ బంగారం పురుగు మెరిసినట్లైంది. తృప్తిగా కన్నులు మూసుకొన్నాడు. ఆ నిర్మలమైన కన్నుల్లో తమలపాకులు బంగారు ఆకులై, అత్త మనస్సు మెత్తని తమలపాకులా మారిన ఇంకో తియ్యని దృశ్యం కనబడింది. *

## సమతా గీతం

అందరంలో ఉన్నది దీపం
ఆది పరమాత్ముని
ప్రతిరూపం
కులద్వేషం తీరని పాపం
తన ద్వేషమె తన పాలిట శాపం

ధనదాహం పేదకు ద్రోహం
తగదోయీ ప్రగతి నిరోధం
సమదృష్టిని ఆలోచించు
శ్రమజీవికి మంచిని పంచు

శ్రమజీవుల ఆక్రందన
కొడిగట్టిన గుండెల రోదన
తడి ఆరని కన్నుల వేదన
మనసుండే మనిషికి శోధన

కులతత్త్వం తొలగించాలి
ధనదాహం నశియించాలి
సమభావం ఉదయించాలి
సమతను ఇటు వెలయించాలి

నవవేదం సృష్టించాలి
నలుగురికీ చాటించాలి
జనతను ఇటు తరలించాలి
చైతన్యం కలిగించాలి

— జి. ప్రభావతి